
మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మల్హర్ : కొండంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు.

# ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరుతున్న నాయకులు, కార్యకర్తలు
- ప్రజల్లో సానుకూల స్పందన

మహదేవపూర్, నవంబర్ 3 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజల మేలు కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు చొరవతోనే మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఎంపీటీసీలు పద్మా ఓదేలు, జయశ్రీ, ఉపాధ్యక్షులు తారా చందు, లింగాల రామయ్య, పట్టణ అధ్యక్షుడు కే రాకేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కే బాపురావు, కాళేశ్వర ఆలయ ధర్మకర్త కుంభం పద్మ, కలికోట దేవేందర్, యూత్ పట్టణ అధ్యక్షుడు ఆర్ రాజశేఖర్, ప్రభుదాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వీ మహేశ్, యూత్ మండల ఉపాధ్యక్షుడు తోట మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మల్హర్‌లో..

మల్హర్ : ఇంటింటా ప్రచారంలో భాగంగా కొండంపేట చిన్నతూండ్ల, తాడిచర్ల, కొయ్యూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతాయన్నారు. ప్రభుత్వపరంగా పుట్టలింగమ్మ చారిటబుల్ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. పుట్ట మధూకర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, గ్యారెంటీ లేని పథకాలతో ముందుకు వస్తున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆడ్డూరి కుమారస్వామి, పులిగంటి మమతా నర్సయ్య, చైర్మన్ రామారావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బూడిది సదానందం, సింగిల్ విండో డైరెక్టర్ రాజమ్మా రాజయ్య, గ్రామ అధ్యక్షుడు పులిగంటి రాములు, మిర్యాల దిలీప్‌రావు, తాండ్రా మల్లేశ్, తాండ్రా సదానందం, తాండ్రా మర్క, శ్యామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మహదేవపూర్ : బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుయాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీసీ నాయకులు కే బాపు, కేదారి గీత, తడకల రమేశ్, కూరతోట శ్రీహరి,క లికోట దేవేందర్, లింగాల రామయ్య, తారా చందు, అలీంఖాన్, రాజశేఖర్ మెరుగు లక్ష్మణ్, మెరుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు నామినేషన్లు నిల్

మరిపెడ, నవంబర్ 3 : ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు అధికారులు మరిపెడలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్ల కోసం ఏర్పాట్లు చేశారు. తొర్రూరు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహారావు మాట్లాడుతూ తొలిరోజు నామినేషన్లు ఏ రాజకీయ పార్టీ అభ్యర్థులు వేయలేదని వెల్లడించారు.


దవాఖానలో పేషెంట్‌కు డయాలసిస్ చేస్తున్న వైద్య సిబ్బంది

## ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సేవలు

మహదేవపూర్, నవంబర్ 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సేవలు శుక్రవారం అందుబాటులోకి వచ్చాయి. సేవల కోసం నమోదు చేసుకున్న పేషెంట్‌కు సెంటర్ నిర్వాహకులు డయాలసిస్ చేశారు. వైద్యుల సూచనల మేరకు రోగులకు నిర్దేశిత రోజుల్లో సేవలు అందుతాయని తెలిపారు. డయాలసిస్ పక్రియ, నిర్వహణ తీరును ఆసుపత్రి సూపరింటెండెంట్ గంటా చంద్రశేఖర్ వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముందుగా డయాలసిస్ పేషెంట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జి, సాంకేతిక నిపుణుడు సురేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


రమేశ్ గౌడ్‌కు బీఆర్ఎస్ కండువా కప్పుతున్న సర్పంచ్ శ్రీపతిబాపు

## బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా రమేశ్ గౌడ్

మహదేవపూర్, నవంబర్ 3 : మండల పరిధిలోని బెగ్లూర్ గ్రామంలో ఎంపీటీసీ చల్లా పద్మా ఓదేలు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా ముక్కెర రమేశ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రమేశ్‌ను పలువురు అభినందించారు. అలాగే గ్రామానికి చెందిన ఆకుల రవికి మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకే మధు, ఎస్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్, ఆర్ఐ భాస్కర్

## మావోయిస్టులకు సహకరించొద్దు

మహాముత్తారం, నవంబర్ 3: మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని మహాముత్తారం ఎస్సై సుధాకర్, సీఆర్పీఎఫ్ ఆర్ఐ భాస్కర్ సూచించారు. శుక్రవారం మండలంలోని పొలంపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు కాకుండా చూసుకోవాలన్నారు. ఎవరికి నైపుణ్య తరగతులు, ఏ విభాగంలో కావాలో పూర్తి వివరాలను సీఆర్పీఎఫ్ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక పార్టీ..రెండు కార్యాలయాలు

**మరిపెడలో ఆధిపత్య పోరు ■ గందరగోళంలో కాంగ్రెస్ శ్రేణులు**

మరిపెడ, నవంబర్ 3 : కాంగ్రెస్‌లో అధిపత్య పోరుతో రెండు పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడం మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ దుస్థితిని చెబుతున్నాయి. డోర్నకల్ నియోజకర్గం కేంద్రమైన మరిపెడలో పోటాపోటీగా పార్టీ కార్యాలయాలు స్థాపించారు. నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేస్తున్నారు. ఎటువైపు పోతే ఏం తంటానోనని పార్టీలో ఉన్న ఒకరిద్దరు నేతలు అయోమయానికి గురవుతున్నారు. ఒక జాతీయ రాజకీయ పార్టీకి రెండు మండల కార్యాలయాలు....ఇద్దరు మండల అధ్యక్షులు ఉండగా ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్నారు. స్థానికేతరుడైన సూర్యాపేటకు చెందిన జాటోత్ రాంచంద్రూనాయక్, కురవి మండలానికి చెందిన నెహ్రూనాయక్ కాంగ్రెస్ నుంచి పోటాపోటీగా టికెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. మధ్యలో మరో యువ నాయకుడు తనకే టికెట్ అంటూ ఇటీవల తన వ్యక్తిగత మ్యానిఫెస్టోను ప్రకటించి వెళ్లారు. వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఈ ముగ్గురు నేతలు మాసం రోజులుగా ఢిల్లీలో మకాం వేసి అధినాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గంలో పలుమార్లు పర్యటించారు. ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో నెలకొన్న దయనీయ పరిస్థితిని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 6 నుంచి కళా ఉత్సవాలు

**డీఈవో రాంకుమార్**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 3 : భూపాలపల్లి జిల్లాలోని మండల కేంద్రాల్లో నవంబర్ 6,7న ఎంఈవోలు కళా ఉత్సవాలు నిర్వహించాలని డీఈవో ఎన్ రాంకుమార్, కో-ఆర్డినేటర్ లక్ష్మణ్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గెలుపొందిన కళాకారుల వివరాలను డీఈవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గాత్ర, వాయిద్య సంగీతం, నృత్యం, దృశ్య కళలు, దేశీయ బొమ్మలు, ఆటలు, నాటకం వంటి అంశాల్లో 9,10 తరగతి, ఇంటర్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు కళా ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గెలుపొందిన విద్యార్థులు అనర్హులని, ఒక విద్యార్థి ఒక అంశంలోనే పాల్గొనాలని, ప్రతి అంశంలో ఒక బాలుడు, బాలిక వేర్వేరుగా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన బాలబాలికలకు జిల్లా స్థాయిలో నవంబర్ 9,10న భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

## కుమ్రం భీమ్‌కు ఘన నివాళి


మల్హర్, నవంబర్ 3 : మండలంలోని కొయ్యూరు గ్రామంలో నాయకపొడు సేవా సంఘం ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ 83వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేశ్ మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలు, పోడుభూములపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అయూబ్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు తాజుద్దీన్, గ్రామ అధ్యక్షుడు ఊర పెద్ది భాస్కర్ డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటి నాగరాజు, మండల అధ్యక్షుడు గొట్టం లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షుడు పెద్ది కొమురయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి తోట రాధాకృష్ణ, గ్రామ సలహాదారుడు చేద దేవేందర్, గుంటి వినయ్ పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

కాళేశ్వరం, నవంబర్ 3 : మేకల మహేశ్, శనిగరం రంజిత్ కాళేశ్వరంలో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానికులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మనోహర్, హైదర్, నగునూరి రాజు తదితులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ రోడ్డు మరమ్మతు చేయాలి

ఏటూరునాగారం, నవంబర్ 3 : జాతీయ రహదారి అధ్వానంగా మారుతున్నా సంబంధిత శాఖ అధికారులు మరమ్మతు చేయడం లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఒక ప్రకటనలో ఆరోపించారు. మండలంలోని చిన్నబోయినపల్లి నుంచి వాజేడు వరకు భారీ వాహనాల రాకపోకలతో హైవే రోడ్డు అనేక చోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారిందన్నారు. జంపన్నవాగుపై నిర్మించిన వంతెనల వద్ద, మట్టి పోసి రోడ్డు ఎత్తు చేసిన ప్రదేశంలో అక్కడక్కడ దెబ్బతిన్నట్లు తెలిపారు. అనేక చోట్ల రోడ్డుకు ఇరువైపులా గుంతలు పడి ప్రమాదకరంగా మారిందన్నారు. అనేక చోట్ల చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు కన్పించకుండా ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి రోడ్డు మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.


కుంగిన రోడ్డు



ప్రెషర్స్ డేలో మాట్లాడుతున్న నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

తాడ్వాయి, నవంబర్ 3 : విద్యార్థులు వ్యవసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఇంటర్ నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ రాంపాక ఐలయ్య ఆధ్వర్యంలో ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి. అనంతరం మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన సాత్విక, అనూషను సన్మానించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ సర్పంచ్‌కు పితృవియోగం

వెంకటాపూర్, నవంబర్ 3 : మండలంలోని నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పోలం లక్ష్మణ్ తండ్రి మల్లయ్య శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతదేహానికి ఎన్నికల మండల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు మాడుగుల రమేశ్, ఎర్రబెల్లి గోపాల్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు హర్జినాయక్, బుర్ర సమ్మయ్య, గై అశోక్, ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.